# అవతార్ మెహెర్‌బాబా ఇచ్చిన ప్రభుస్తుతి

**(సర్వమత జనబాహుళ్యానికి అమోదయోగ్యమైనది)**

ఓ పర్వర్దిగార్,సర్వపోషకా। సర్వ రక్షకా।
నీవు ఆదియును అంతమును లేని వాడవు, అద్వయుడవు।
నిరుపమానుడవు, నీ ప్రమాణమెవ్వరును ఎరుంగనేరరు.
నీవు వర్ణము, నామము, రూపము, గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు, గంభీరుడవు, ఊహాతీతుడవు
భావనాతీతుడవు, శాశ్వతుడవు, నాశము లేనివాడవు.
నీవు అవిభాజ్యుడవు, దివ్యచక్షువులతో గాని నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి, నీవు ఎల్లప్పుడు నున్నావు,
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు, నీవు అన్నింట నున్నావు
మరి నీవు అంతటికీ, అన్నింటికి ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు, పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు, అవ్యక్తుడవు, అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడులోకములలోనున్నావు, ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు, స్వతంత్రుడవు.

నీవు సృష్టికర్తవు, ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను, హృదయలను ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు, సర్వవ్యాపివి, నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు, అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు, సర్వజ్ఞుడవు, అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి, జ్ఞానమే నీవు.
నీవు సర్వదయాళుడవు, నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు, అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన, ఆనందముల త్రిమూర్తివి,
నీవే సత్యమునకు మూలము, ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు, సర్వోన్నతుడవు,
నీవు ప్రభుడవు, పరమేశ్వరుడవు,
నీవు పరుడవు, పరాత్పరుడవు.
నీవు పరబ్రహ్మవు, పరమాత్మవు, అల్లాహ్, ఇలాహీ, యజ్దాన్,
అహురామజ్ దా, ప్రియతముడైన భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు, ఏకైక పూజ్యుడవు.

## అవతార్ మెహెర్‌బాబా ఇచ్చిన పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మ, యా-యాజ్దాన్,**
**లా ఇలాహ ఇల్లిల్లాహ్, ఓ గాడ్, ఫాదర్ ఇన్ హెవెన్.**

పరమ దయానిధివగు ఓ ఈశ్వరా!

మా పాపములన్నిటికిని మేము పశ్చాత్తాప పడుచున్నాము. అసత్యము, అధర్మము, అపవిత్రమును అగు మా ప్రతి తలంపునకు, పశ్చాత్తాప పడుచున్నాము.

పలికి యుండరాని పలికిన ప్రతి మాటకును, చేసి యుండరాని చేసిన ప్రతి చేతకును, మేము పశ్చాత్తాప పడుచున్నాము.

స్వార్థముచే ప్రేరేపింపబడిన ప్రతి పనికిని, ప్రతి మాటకును ప్రతి తలంపునకును, ద్వేషముచే ప్రేరేపింపబడిన ప్రతి పనికిని, ప్రతి మాటకును, ప్రతి తలంపునకు, మేము పశ్చాత్తాప పడుచున్నాము.

ముఖ్యముగా, కామముతో కూడిన మా ప్రతి తలంపునకు, కామ ప్రేరితమగు మా ప్రతి చేతకును, పలికిన ప్రతి అనృతమునకు, సమస్త కపటవర్తనమునకు, అడి తప్పిన ప్రతి వాగ్దానమునకు, సమస్త పరనిందలకు, పరోక్ష నిందలకు, మేము పశ్చాత్తాప పడుచున్నాము.

ఇంకనూ, ముఖ్యముగా కూడా, పరులకు నాశన మొనగూర్చిన మేము చేసిన ప్రతి పనికిని, ఇతరులకు బాధ కలుగజేసిన మేమాడిన ప్రతి మాటకును, చేసిన ప్రతి చేతకును, ఇతరులకు బాధ కలుగవలెనని మేము కోరిన ప్రతి కోర్కెకును, మిక్కిలి పశ్చాత్తాప పడుచున్నాము.

అపార దయనిధివగు ఓ ఈశ్వరా! మేము చేసిన ఈ పాపమలన్నింటికిని క్షమింప వేడుకొనుచున్నాము. తలపులలో, మాటలలో, చేతలలో, నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక నిరంతరము విఫలలమగుచున్న మమ్ములను క్షమింప వేడుకొనుచున్నాము.

## మెహెర్‌బాబా తన ప్రేమికులకు మండలి సభ్యులకు ఇచ్చిన ప్రార్థన

ప్రియదైవమా! నిన్ను అధికాధికముగా ప్రేమించనట్లును, ఇంకను అధికముగా, ఎంతో అధికముగా నీతో ఐక్యము పొందగల అర్హత సంపాదించునంతవరకూ మాకందరకు సహాయము చేయుము మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును వీడకొండని విధముగా మాకందరికి సహాయభూతుడవు కమ్ము.